

జిఎస్ఎల్వి విజయవంతం కావాలి
చెంగాళమ్మకు పూజలు

ప్రజాశక్తి- సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో వెలసిన శ్రీచెంగాళమ్మ పరమేశ్వరీని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం దర్శించి పూజలు చేశారు. శ్రీహరికోట నుండి జరిగే జిఎస్ఎల్వి -ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతమై ఇన్ శాట్ -3 డీఎస్ ఉపగ్రహం విజయవంతంగా అంతరిక్ష కక్షలోకి చేరుకోవాలని కోరుకుంటూ చెంగాళమ్మకు పూజలు చేశారు. అనంతరం ఇస్రో ఛైర్మన్‌కు ఆలయ ట్రస్ట్ సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆలయ మర్యాదలు అందజేశారు. సోమనాధ్ మాట్లాడుతూ భారతవాతావరణశాఖ ప్రయోజనాల కోసం శనివారం ఇన్ శాట్ 3 డిఎస్ ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మరో జిఎస్ఎల్వి -ఎఫ్15 రాకెట్ ద్వారా జూన్ నెలలో నిసార్ ఉపగ్రహం ప్రయోగంకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే 3వ ఎస్ఎస్ఎల్వి, పిఎస్-ఎల్వి ప్రయోగాలు ఉంటాయని సోమనాథ్ తెలిపారు.

పకడ్బందీగా ఎన్నికల విధులు


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎన్నికల విధులు ఎప్పుడు కొత్తగానే ఉంటుందని జిలా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఉదయం జెసి క్యాంపు ఆఫీసు నుండి ఎలక్షన్స్, పోలింగ్ కేంద్రాల పరిశీలన, రేషన్ పంపిణీ, హౌస్‌సైటీస్, అంశాలపై ఆర్డీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, విఆర్ఓలు, బిఎల్ఓలు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ గతంలో ఎన్నిసార్లు ఎన్నికల విధులు నిర్వహించిన కొత్తగానే ఉంటుందన్నారు. 18 నుండి 21 సంవత్సరాల లోపు యువత ఫారం6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకొని వారు స్కూల్ సర్టిఫికేట్, ఆధార్, బర్త్ సర్టిఫికెట్‌ను ఈ ఆర్ఓలు పరిశీలించిన తర్వాతనే జిల్లా కలెక్టరేట్ నందు వెరిఫై చేయించుకోవాలని అన్నారు. ఫారం 7కు సంబంధించి డబ్బుల్ ఎంట్రీలు, డ్యూబుల్ కేట్, మరణించిన వాటిని మళ్ళీ ఒక్కసారి పరిశీలించాలని, ఫారం 8కు సంబంధించి తహశీల్దార్లు స్వయంగా ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలించాలన్నారు. ఓటర్ జాబితా కు సంబంధించి న్యూస్ పేపర్లలో వచ్చిన అంశాలకు సంబంధించి సంబంధిత మండల తహశీల్దార్లు వెరిఫై చేసి వాటికి సంబంధించిన నివేదికను కలెక్టర్ కార్యాలయం పంపించాలన్నారు. 6,7 మరియు 8 ఫార్మ్స్‌కు సంబంధించి ఇతరులపై ఆధార పడవద్దు అనితహశీల్దార్‌లు స్వయంగా అప్‌లోడ్ చేయాలన్నారు. మీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పెయింటింగ్ వేయించి సర్కిల్ లోపల పోలింగ్ కేంద్రం నెం.నియోజకవర్గం నెం వేయించడంతో పాటుగా ఈఆర్ఓ, ఆర్ఓ, ఏఈఆర్ఓ, బిఎల్ఓ, ఎస్‌హెచ్‌ఓల హోదా, ఫోన్ నెంబర్లు వేయించాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 15 వందలపై ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రాలకు గుర్తించి వాటికి అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి ప్రపోజల్స్ పంపించాలన్నారు. హౌస్‌సైట్లు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి విఆర్ఓలు పంచాయతీ సెక్రటరీలు సమన్వయం చేసుకొని రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. రిజెక్ట్ చేసిన వాటిని మళ్లీ ఒకసారి తహశీల్దార్లు పరిశీలించాలని, గతంలో పంపిణీ చేసిన ఇల్లు పట్టాలు వాటిలో రిజెక్ట్ అయిన వాటిని మళ్ళీ ఒక్కసారి పరిశీలించిన తర్వాత 90 డేస్ లో ఇంటి పట్టాలకు వచ్చి దరఖాస్తులను పరిశీలించాలన్నారు. ఎఫ్‌పి షాపుల ద్వారా రేషన్ పంపిణీకి సంబందించి డిటిలు దగ్గర ఉండి పంపిణీ పూర్తి చేయాలని ఇంకా కొన్ని మండలాలలో చాలా తక్కువుగా పంపిణీ చేయడం జరిగిందని వెంటనే పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని సంబందించిన తహశీల్దార్‌లను ఆదేశించారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి డిఆర్ఓ.బి.పుల్లయ్య,డిప్యూటీ కలెక్టర్ వెంకటశివ, ఆర్డీఓలు, తహశీల్దార్లు, విఆర్ఓలు, పంచాయతీ సెక్రటరీలు, బిఎల్ఓలు వారికి సంబంధించిన కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఎన్నికల్లో నోడల్ అధికారుల బాధ్యత కీలకం
జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు


సాధారణ ఎన్నికల నిర్వహణలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకమని జెసి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశంలో 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి నియమించిన నోడల్ ఆఫీసర్ల వారి సహాయక సిబ్బందితో ఎన్నికల నిర్వహణపై జెసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ 2024-సాధారణ ఎన్నికల నిర్వహణలో నోడల్ ఆఫీసర్లు బాధ్యత కీలకమన్నారు. నోడల్ ఆఫీసర్లకు కేటాయించిన విధులను వారి సహాయక సిబ్బందితో ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించి జిల్లాలో ఎలక్షన్స్ విజయవంతంగా నిర్వహిద్దామన్నారు. ఈ 19 సోమవారం నుండి ఎన్నికల నిర్వహణపై నిర్వహించే సమావేశాలకు తప్పనిసరిగా ఎన్నికల విధులకు కేటాయించిన అధికారులు హాజర్ కావాలని, ఎలక్షన్స్ సమావేశాలకు హాజర్ కానీ అధికారుల పై చర్యలు తీసుకుంటామన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరు ఎన్నికల నియమావళి బుక్‌ను పూర్తిగా చదువుకొని పూర్తి అవగాహన కలిగి ఉండలన్నారు. ఈ నెలాఖరు వరకు ఉదయం మీ కార్యాలయాల పనులు చేసుకొని మధ్యాహ్నంపై మీకు కేటాయించి సహాయక సిబ్బందితో ఎలక్షన్ విధులకు సంబంధించి పనులు చూసు కోవాలన్నారు. ఎన్నికల విధులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఎన్నికలలో అందరం కలసి సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం జరుగుతుందన్నారు. సమావేశంలో వివిధ నోడల్ ఆఫీసర్లు వారి సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

జిఎస్ఎల్వి-ఎఫ్ 14 ప్రయోగం విజయవంతం

సమాచార ఉపగ్రహ ప్రయోగాలలో అరుదైన ప్రయోగం...



ప్రజాశక్తి- సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో శాస్త్రవేత్తలు మరో అత్యంత కీలకమైన ఉపయోగాత్మకమైన ఉపగ్రహాన్ని శనివారం ప్రయోగించి ఘనవిజయం సాధించారు. శ్రీహరి కోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్ఎల్వి- ఎఫ్ 14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సమాచార సేవలకు ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టారు. 2275 కిలోలు బరువు ఉన్న కనీసం 10 సంవత్సరాల పాటు దేశానికి సేవలు అందిస్తుందని అనుకుంటున్న ఇన్‌శాట్ 3 డీఎస్ బహుళ ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఇప్పటికే భారత్ ఎన్నో ఇన్‌శాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. అయితే వాటిలో కొన్నికాలం తీరాయి. మరికొన్ని ఉపగ్రహాలు విజయవంతంగా కక్ష్యలోకి చేరలేకపోయాయి. గతంలో భారీ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిని అనుకున్న కక్ష్యలోకి చేర్చలేకపోయినా శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఇన్ శాట్ 3డిఎస్ పేరుతో సరికొత్తగా శాటిలైట్‌ను రూపొందించి ప్రయోగించారు. ఈ ఉపగ్రహ నిర్మాణం కూడా కొత్త డిజైన్‌తో రూపొందించారు. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్వి) సిరీస్‌లో ఇప్పటికీ 15రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉన్నారు. 2000 కిలోలకు పైగా ఉపగ్రహాలను అలవోలుగా అంతరిక్షంలోకి చేర్చగలిగే సామర్థ్యం కలిగిన ఈ తరహా రాకెట్లలో కొన్ని ఫెయిల్యూర్స్ ఉన్నాయి. అయితే ఇటీవల


నింగిలోకి దూసుకెళుతున్న జిఎస్ఎల్వి - ఎఫ్ 14

జిఎస్ఎల్వీ ప్రయోగాలు కూడా మన సాంకేతిక పరిజ్ఞానంతోనే రూపొందించబడి విజయవంతమయ్యాయి. ప్రస్తుతం 10వ సారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రాకెట్ లోని మూడవ కీలక దశ అయిన క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని శాస్త్రవేత్తలు 16వ జిఎస్ఎల్వి ప్రయోగం విజయవంతం చేశారు. ఈ రాకెట్ మూడు దశలతో నిర్మితం కాగా అందులో మొదటిది ఘన ఇంధనం, రెండవది ద్రవఇంధనం, మూడవది క్రయోజనిక్ ఇంధనం కావడం విశేషం. ఈ రాకెట్‌తో కేవలం ఒకే ఒక ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని జియోట్రాన్స్ ఫర్ ఆర్బిట్‌లోకి చేర్చారు. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, భూమికి 36,647 కిలోమీటర్ల ఎక్కువ దూరం దీర్ఘ వృత్తాకార కక్షలోకి చేరిన తర్వాత ఈ ఉపగ్రహాన్ని భూకేంద్రాల నుంచి నియంత్రించి నిర్ణీత కక్ష్యకు చేర్చారు. రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 1123 నిమిషాలకు ఇన్ శాట్ 3 డీఎస్ కక్షలో ప్రవేశిస్తుంది.

ఈవిఎంలపై అవగాహన


ఈవిఎంలపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లో ఓటు వేసే విధానంపై ఓటర్లకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏఈఆర్వో, కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. శనివారం చర్చి వీధిలోని మార్కెట్ వద్ద ఈవీఎంల పనితీరు, ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ స్థానికంగా ఉన్న ఓటర్లకు ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈవీఎంలలో అభ్యర్థుల పేర్లు, గుర్తులు ఎక్కడ ఉంటాయి..? ఓటు వేయాలంటే ఏ బటన్ నొక్కాలి? వేసిన ఓటు చెల్లుబాటు అయ్యిందా లేదా? తెలుసుకోవడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించారు. వీవీప్యాట్ ద్వారా ఓటు ఏ గుర్తుకు పడిందో సరి చూసుకోవచ్చని తెలిపారు. ఈవీఎంలలో ఎలా ఓటు వేయాలో తెలియపరుస్తూ నమూనా పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు ఈవీఎంల వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరపాలక పరిధిలో పోలింగ్ కేంద్రాల్లోనూ ఈవీఎంల ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏసిపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిల చెల్లించాలి
తహశీల్దార్ కార్యాలయం ఎదుట జేపీసీ ధర్నా



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏపీ జేఏసీ నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆర్థిక బకాయిలు చెల్లించాలంటూ ఆందోళన చేస్తున్న ఏపీ జేఏసీ శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు వివిధ సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ప్రభుత్వ తీరు నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఏపీజేఏసీ జిల్లా అధ్యక్షులు కెవి.రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆర్థిక బకాయాలను వెంటనే చెల్లించాలన్నారు, సిపిఎస్‌ను రద్దుచేసి ఓపి చేస్తున్న అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్దసంఘాలు పాల్గొన్నారు.

పలమనేరు: పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు వెనువెంటనే విడుదల చేయాలని ఏపీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పలమనేరు ఎన్‌జీవో హోం ఆవరణలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా జేఏసీ ఛైర్మన్ ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులకు రావాల్సిన రూ. 25,500కోట్ల బకాయిలు ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 30శాతం మధ్యంతర భృతి మంజూరు చేసి 12వ పిఆర్సి ప్రకటించాలని కోరారు. ఉద్యోగులు దాచుకున్న ఏపీజిఎల్ఐ, జిపిఎఫ్ సొమ్ములు కూడా తిరిగి చెల్లించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. జనరల్ సెక్రెటరీ ప్రకాష్ మాట్లాడుతూ సరెండర్ లీవులు చెల్లించకపోవడం దారుణమన్నారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి.రమణ మాట్లాడుతూ అప్రెంటిస్ విధానాన్ని తిరిగి తెచ్చే ప్రయత్నం సరికాదన్నారు. హెల్త్ కార్డులు ఈ ప్రభుత్వ హయాంలో ఎందుకు ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రధాన డిమాండ్‌లపై ప్రభుత్వ సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు విజయ్‌కుమార్, ఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, కార్యదర్శి జయమ్మ, పెన్షనర్ల సంఘం వెంకటకృష్ణ, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో మాజీ సైనికులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లాలోని మాజీ సైనికులకు ఎలక్షన్ డ్యూటీ చేయుటకు ఆసక్తి గల 60 సంవత్సరాల లోపు మాజీ సైనికులు మీ ఆర్మీ నెంబర్, ర్యాంక్, అడ్రస్, ఆధార్ నెంబర్‌తో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం, చిత్తూరులో ఈనెల 19వ తేదీ సోమవారం లోపల మీ పేర్లను నమోదు చేసుకొన వలసిందిగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.విజయశంకర్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు.

ఓటర్ సమాచార కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
డిఆర్‌డిఏ పిడి తులసి


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పిడి తులసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటు ప్రాధాన్యతను దాన్ని వినియోగించుకునేందుకు నిర్దేశించిన ఓటరు సమాచార కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు డిఆర్‌డిఏ పిడి తులసీ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు మండల సమాఖ్యలో ఓటరు సమాచారకేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు ఆర్థికపరమైన పలు అంశాలపై అవగాహన కలిగిందని, ఇదే తరహాలో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో ప్రజాస్వామ్య విలువలను పెంచి, ఓటు విలువ దాని ప్రాధాన్యతపై అవగాహన కల్పించడానికి జిల్లాలో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇందులో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఓటర్ల హెల్ప్‌లైన్ యాప్, సి విజిల్‌తోపాటు సాక్ష్యం యాప్‌లపై మండల సమాఖ్యలో ముమ్మర చర్చ జరిగే విధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఈ యాప్‌లతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతోపాటు, ఓటరుగా నమోదైన వారు దానికి సంబంధించి వివరాలను స్వయంగా తెలుసుకోవచ్చని, అలాగే వికలాంగులు తమ ఓటు హక్కును ఎలాంటి ఇబ్బంది లేకుండా వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. మై ఓట్ మై డ్యూటీ అన్న నిదానంతో గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా సంఘ సభ్యులు కృషి చేయాల న్నారు. ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చిన హెల్ప్ లైన్, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునే సాక్ష్యం యాప్, సివిజిల్ యాప్‌పై అందరికీ అవగాహన కల్పించాలని లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. స్వయం సహాయ సంఘ సభ్యులు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను చైతన్యపరిచి ఈ యాప్ లపై అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేసిన సమాచార కేంద్రాల్లో ఓటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియతో పాటు ఈవీఎంల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అత్యంత విలువైందని దాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామీణ మహిళను సంఘసభ్యులు చైతన్య పరచాలన్నారు. అనంతరం ఈవీఎంల పనితీరుపై సమగ్రంగా వివరించారు. డిపిఎం వెంకటేష్, ఏపిఎం వలి, మండల సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'రాజధాని ఫైల్స్'ను అడ్డుకోవడం దారుణం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అమరావతి రాజధానికి బంగారు లాంటి పచ్చని పంటలు పండే 33వేల ఎకరాలు వ్యవసాయ భూములను ఇచ్చిన సన్న, చిన్నకారు రైతులు, బడుగు బలహీనవర్గాల రైతుల త్యాగాలను అవమానిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు గురజాల జగన్మోహన్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పుతూ విడుదలైన చిత్రాన్ని గురజాల జగన్మోహన్, పలువురు తెలుగుదేశం నాయకులు స్థానిక రాఘవ థియేటర్లో వీక్షించారు. వారు మాట్లాడుతూ యాత్ర-2 సినిమాకు ప్రభుత్వమే జీవోజారీ చేసి కలెక్టర్ల ద్వారా సర్కులర్‌ను జారీ చేసి వాలంటీర్లను పురమయించి డ్వాక్రా సంఘాలు సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ప్రభుత్వ ఈసినిమా చూడాలని బలవంత పెట్టడం జగన్మోహన్ రెడ్డి పిచ్చికి, వికృత పరిపాలనకు పరాకాష్ట కాదా హైకోర్టులో జగన్మోహన్ రెడ్డి వేసిన స్టేట్ పిటిషన్ కొట్టేసి రాజధాని ఫైల్స్ సినిమా ఆడడానికి అనుమతులు మంజూరు ఉత్తర్వులు జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటి గుణపాఠం జగన్మోహన్‌రెడ్డి ఇన్ని కుట్రలు చేసినా అమరావతి రాజధాని రైతులకు చేసిన ద్రోహాన్ని, మోసాలను, అధికార అడ్డం పెట్టుకుని అణచివేసిన విధానాలన్నీ కూడా ఈ సినిమా ద్వారా ప్రజలందరూ చూసి చైతన్యవంతులై వచ్చే ఎన్నికలలో వైసీపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం పార్టీకి పట్టం కడతారని తెలుపుతూ ఇకనైనా వైసీపీ నాయకులు ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.

కార్మిక చట్టాల కుదింపు దారుణం



అంగన్వాడీ శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోట్లుగా మార్చడం దారుణమని రైతు సంఘం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు అన్నారు. శనివారం స్థానిక ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో చిత్తూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానాలను వివరించారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిఐటియు నాయకులు చైతన్య, సురేంద్ర, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలా, మమత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అపోలో పెద్దలతో సిఎస్‌సిడిఎస్ బృందం చర్చలు




ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగర ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవల కొరకు శనివారం ఉదయం చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ బృందం అపోలో నరేష్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ మెడికల్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ లతో కలసిన చర్చించింది. చిత్తూరు స్మార్ట్‌సిటీ డెవలప్మెంట్ సొసైటీ వినతి మేరకు ఒక సబ్ కమిటీని వేయాలని ఇరువురికి సూచించారు. దీనికి అపోలో, ప్రభుత్వ అధికారులు సానుకూలంగా అంగీకరించారు. అపోలో నుండి ఇద్దరు ప్రభుత్వం నుండి నుండి 5 మంది మొత్తం 9 మంది ఒక సబ్ కమిటీగా ఏర్పాటు అయ్యి, చిత్తూరు నగర ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తారని తెలిపారు. అపోలో కీలక అధికారులు నరేష్ కుమార్‌రెడ్డి, ఏఓ రామ్‌గోపాల్ రెడ్డి, సూపరింటెండెంట్ సుధాకర్ బాబు, ప్రభుత్వ మెడికల్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, ఆర్ఎంఓ సంధ్య, సిఎస్‌సిడిఎస్‌ప్రెసిడెంట్ తాండవ మూర్తి, కార్యదర్శి శివకుమార్ సిఏ, అధికార ప్రతినిధి సత్య, సభ్యులు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ శోభారాణి, రిటైర్డ్ ఎస్పై మురళి, మల్లికార్జునరావుపాల్గొన్నారు.

చేయించినోళ్లు సేఫ్

ప్రజాదృష్టి

దొంగ ఓట్ల లీలలు అధికారులే బలి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:

పాలకులు.. అధికార పక్షం అగడాలు అంతేలేదు. అక్రమాలు..దోపిడులు ఇతరాత్ర వాటి మాట దేవుడెరుగు..ఆఖరికి రాజ్యాంగాన్నే అపహాస్యం చేస్తున్న ఘటనలు కొకొల్లాలు. రాష్ట్రంలో అధికార పక్షం మరో అడుగు ముందుకేసి ఏకంగా దొంగోట్ల నమోదుకు దిగడం. అది బహిర్గతం కావడం, ఎన్నికల కమీషన్ సీరియస్ అవడంతో అధికారులను బలిపశువులను చేశారు. కానీ చేయించినన వారు మాత్రం సేఫ్ అవడం గమనార్హం.

ఆవు చేనులో మేస్తే దూడ గట్టున మేస్తుందా.. అనే చందాగా కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు దూసుకెళుతోంది. ప్రజల ద్వారా, ప్రజల కోసం, ప్రజలే ఎన్నుకోబడేలా రాజ్యాంగం ఏర్పడింది. ఎవ్వరైన ప్రజాసేవ కోసం రాజకీయాల్లో ప్రవేశించే రోజులు ఏనాడో పోయాయి. సంపదనే ధ్యేయంగా...అధికార దాహంతో పరితపించే రోజులు నడుస్తున్నాయి. ఎవ్వరైనా ప్రజాప్రతినిధులు తప్పుచేస్తే, పాలకులు ప్రజాసంక్షేమాన్ని పక్కనపెడితే, అభివృద్ధి దిశగా ముందుకెళ్లకపోతే ప్రజలు తమ ఓటుతో ఎన్నికల సందర్భంగా వారికి తగిన గుణపాఠం చెప్పాలని మేధావులు రాజ్యాంగం ద్వారా ప్రజలకు వజ్రాయుధానికి కంటే బలమైన ఓటుహక్కును కల్పించారు. కానీ నేటి పాలకులు దాన్ని అపహాస్యం చేస్తూ అధికారంలో ఉన్న తమను ఎవ్వడేమి చేస్తాడు అనే ధీమాలో వెళ్లుతున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అధికారులపై ఒత్తిడి తెచ్చి, ఏకంగా తమ గెలుపుకు అనుకూలంగా దొంగఓట్ల నమోదుకు దిగడం దారుణం. ఇలాంటి చర్యలు క్షమించరానివి. కానీ ఏమి చేద్దాం మనది ఘనత వహించిన ప్రజాస్వామ్యం కదా.. ప్రతి ఒకరికి ఏదైనా చేసే స్వేచ్ఛ ఉన్నట్టుంది. అది కూడా అధికార పక్షానికే. అందుకే బరితెగించి, బహిరంగానే రాజ్యాంగాన్ని నిర్వర్యం చేసేలా వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగానే చర్చించుకోవడం గమనార్హం.

దొంగోట్ల పాపం ఎవ్వరి..?

2021లో జరిగిన తిరుపతి లోకసభ ఉపఎన్నికల అక్రమాలు బహిర్గతం కావడంతో దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఉపఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థి గెలుపుకోసం తిరుపతి కేంద్రంగా భారీస్థాయిలో దొంగ ఓట్లు నమోదు కావడం, దీన్నిపై ప్రతిపక్షాలు పోరాడటం, వామపక్ష పార్టీలు, మీడియా స్వయంగా దొంగ ఓటర్లను పోలీసులకు పట్టించడంతో చర్యలు తప్పలేదు. అది కూడా రెండిన్నార సంవత్సరాలు వేచి చూసిన ఈసి ఎట్టికేలకు సంబంధిత అధికారులపై చర్యలకు ఉపక్రమించింది. తిరుపతి ఎన్నికల ఆర్‌వోగా విధులు నిర్వహించిన అప్పటి కార్పొరేషన్ కమిషనర్ గిరీషాను బాధ్యున్ని చేస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా బాధ్యతులు నిర్వహిస్తున్న ఆయన్ని సస్పెండ్ చేసింది. తిలాపాపం తలాపిడికెడు.. కానీ ఒకర్ని భాద్యులు చేయడమేమిటని రాజకీయ పార్టీలు విమర్శించడంతో అప్పటి ఎన్నికల్లో ఏఆర్‌వో వ్యవహరించిన కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ చంద్రమౌళిరెడ్డిని కూడా సస్పెండ్ చేసింది. దొంగఓట్ల కారకులపై చర్యలు తీసుకోవాలనే వాదన తీవ్రం కావడంతో రాజకీయ పార్టీల ఫిర్యాదులను పట్టించుకోలేదని, కొన్ని ఫిర్యాదులను తీసుకున్న వాటిని నిరూగార్చేలా చేశారని, పోలీసుల నిర్లక్ష్యం వల్లే దొంగ ఓట్లు తంతు సాగిందని బావించి, ముగ్గురు సిఐలు శివప్రసాద్‌రెడ్డి, దేవేంద్ర కుమార్, శివప్రసాద్, ఎస్ఐ జయస్వాములు, హెడ్‌కానిస్టేబుల్ ద్వారకానాథ్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. మరో సిఐ అబ్బన్నను విఆర్‌కు బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి గెలవాలనే దొంగ ఓట్లకు ఉపక్రమించింది. అందుకు బాధ్యులు ఎవ్వరు? దొంగఓట్లతో గెలుపొందిన ఎంపిని కనీసం ప్రశ్నించలేదు. దొంగ ఓట్లకు పురమాయించి, అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, బెదిరించిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారపార్టీ పెద్దల పరిస్థితి ఏంటి..? దగ్గరుండి దొంగోట్లు వేయించిన అధికార పార్టీ నాయకులు, దౌర్జన్యానికి పాల్పడిన అనుయుల పై చర్యలు లేవి? ఇవేవి ఉండవు. ఈసి అయినా తమకు అనుకూలంగానే వ్యవహరించాలి అనేలా అధికార పార్టీ వ్యవహరిస్తున్న తీరు పలువుర్ని విస్మయానికి గురి చేస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీనే కాదు. గతంలో పాలించిన పార్టీలది కూడా ఇదే తంతు. వామపక్ష పార్టీలు తప్ప బూర్జవ పార్టీలన్ని అక్రమాలు, అన్యాయాలు, దోపిడిలకే తొలి ప్రాదాన్యత ఇచ్చేలా వ్యవహరిస్తున్నాయి. గతంలో తిరుపతి అసెంబ్లీ ఉపఎన్నికల్లో అప్పడి టిడిపి అభ్యర్థి గెలుపుకోసం సరిహద్దు రాష్ట్రమైన కర్నాటక నుంచి సైతం బస్సుల్లో దొంగ ఓటర్లను తరలించిన విషయం అందరికి ఎరుకే. అప్పటి ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి స్వయంగా నాలుగు బస్సులకు సంబంధించిన దొంగ ఓటర్ల బస్సులకు అడ్డుగా పడుకుని, మీడియా సాక్షిగా పోలీసులకు అప్పగిస్తే కనీసం దొంగ ఓటర్లను పోలీసు స్టేషన్‌కు కూడా తరలించిన పాపనపోలేదు. తిరుపతి కేంద్రంగా దొంగ ఓట్ల దందా దశాబ్దాకాలంపైగా బహిరంగంగానే జరుగుతున్న ప్రశ్నించే వాడు లేదు, ఒక వామపక్షాలు తప్పా.

ఎంఎల్‌సి ఎన్నికల్లోనే ఇదే తంతు...!

ఉపాధ్యాయ, పట్టాభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కూడా ఇదే తంతు. ఏకంగా సంతకం కూడా రానీ నిశాని పట్టాభద్రుడి ఓటరుగా నమోదైన ఘటనలు అనేకం. ఐదో తరగతి కూడా చదవని వ్యక్తి పట్టాభద్రుడుగా ఓటుహక్కు వినియోగించుకోవడం సాక్షాత్తు మీడియానే బహిర్గత పరిచింది. స్కూల్ మోహం కూడా చూడని వారు ఉన్నత చదువులు చదివారనేలా అధికార పార్టీ వ్యవహరించిన తీరు తిరుపతివాసులకు కెరుకే. కార్పొరేషన్ ఎన్నికల్లో అయితే సాక్షత్తు ఎన్నికల అధికారి కార్యాయలం గేటు వద్దే అధికార పార్టీ నాయకులు కాపుకాసి నామినేషన్ వేసేందుకు వచ్చిన ప్రత్యార్థులపై దాడి చేయడం, వారి పత్రాలు చింపేయడం, వారిని కిడ్నప్ చేయడం, పోటీ దారులను భయబ్రాంతులకు గురి చేయడం అందరికి తెలిసిన వాస్తవం. పోలింగ్ సమయంలో అధికారపార్టీ నాయకులు మాత్రమే ఏజెంట్లు ఉంటూ మిగిలిన ఏజెంట్లను బయటకు పంపి అధికారుల అండతో ఓట్లు గుద్దుకున్నారన్న ఆరోపణలు పెలుబిక్కాయి. ఇక సంస్థాగత ఎన్నికల్లో జరిగిన ఘోరాలు, నేరాలు, దౌర్జన్యాలు లెక్కలేనన్ని, అన్ని ఏకగ్రీవాలే, ప్రజలు, వామపక్షాలు తిరగబడిన ప్రాంతాల్లో తూతుమంత్రంగా కొన్ని స్థానాల్లో మాత్రం ఎన్నికలు జరిపాము అనిపించుకున్నారు. ఇలా రాజ్యాంగాన్ని పాలకులు తమ చేతుల్లోకి తీసుకుని, అన్ని తామే అనేలా వ్యవహరిస్తే ఇంక ప్రజాస్వామ్యం ఎక్కడుంటుంది. కనీసం ఎన్నికలైన పకడ్బందిగా, పారదర్శకంగా నిర్వహించి, ప్రజలకు నచ్చిన వారిని ఎన్నుకునే ఎన్నికలు సక్రమంగా జరగాలని పలువురు నిపుణులు, ప్రజలు కోరుకుంటున్నారు.

తహశీల్దార్‌కి సన్మానం

ప్రజాశక్తి-రామకుప్పం: మండలం నుంచి బదిలీ అయిన తహశీల్దార్ మురళిని పలువురు ఘనంగా సన్మానించారు. శనివారం రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. మండలంలో ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకొని అభినందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో రాధాకృష్ణ, డీటీ దిలీప్‌కుమార్, ఎంపిపి సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్‌రెడ్డి, నాయకులు బాబురెడ్డి, చంద్రారెడ్డి, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటలో రూ.41వేల ఆదాయం

ప్రజాశక్తి-సోమల: చేపల చెరువు వేలం పాటలో నజంపేట పంచాయతీకి రూ.41వేల ఆదాయం వచ్చినట్లు ఈవోఈఆర్డీ లక్ష్మీదేవి తెలిపారు. శనివారం స్థానిక సచివాలయంలో వేలం పాట నిర్వహించినట్లు చెప్పారు. పంచాయతీలోని సోమప్ప చెరువు రూ.32,500, శ్రీకృష్ణ చెరువు రూ.9500ల చొప్పుల వేలం ద్వారా ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. గత ఏడాధి రూ.33వేలు ఆదాయం రాగా ఈ ఏడాధి రూ.8వేల ఆదాయం పెరిగిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబిత, ఎంపీటీసీ జిన్నా, ఉప సర్పంచ్ ముబారక్, నాయకులు ఖయ్యూం భాష పాల్గొన్నారు.

పథకాల అమలులో వలంటీర్లది కీలక పాత్ర: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెద్దపంజాణి: సీఎం జగన్ పాలనలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులేస్తోందని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వలంటీర్లు వారధులుగా నిలిచారని ఆయన కొనియాడారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో వలంటీర్లకు సేవా అవార్డులను అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, జెడ్పిటిసి సుష్మకీర్తి, మండల కన్వీనర్ బాగారెడ్డి, నాయకులు శంకరప్ప, తమ్మిరెడ్డి, రవికుమార్, భాస్కర్, అఖిలా, జాఫర్, లతీఫ్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణప్పకి నివాళి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని వెంగంవారిపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు నారాయణప్ప మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి ఆ గ్రామానికి చేరుకొని నారాయణప్ప భౌతికాయానికి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యంశెట్టి, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్‌వ విజయులురెడ్డి అన్నారు. శనివారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ హేమలత, డాక్టర్ ధనంజయరెడ్డి, హరిబాబు, కార్తీక్, గోపికృష్ణ, జోగి ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

చేతి పంపునకు మరమ్మతులు చేయండి

ప్రజాశక్తి-పులిచర్ల: మండలంలోని కల్లూరు పంచాయతీ ఈర సానివారిపల్లెలో చేతి పంపును వెంటనే మరమ్మతు చేపట్టాలని ఆ గ్రామస్తులు కోరారు. శనివారం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని చేతిపంపు నెల రోజుల క్రితం మరమ్మతులకు గురైందన్నారు. దీనిపై సంబంధిత అధికారులకు తెలపడంతో మెకానికల్ చేతి పంపు పరికరాలను తొలగించారన్నారు. అయితే నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు అమర్చక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. కరెంటు లేని సమయంలో తాగునీటి కోసం ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణం చేతి పంపును అమర్చాలని మహిళలు కోరారు.

'వైసీపీని మళ్లీ గెలిపించుకుందాం'

ప్రజాశక్తి-గంగాధర్ నెల్లూరు: వైసీపీని తిరిగి మళ్లీ గెలిపించుకుందామని ఆ పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ముని రాజారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిన్నమ్మరెడ్డి, లక్ష్మీప్రియ దామోదరం, హరిబాబు, ఏకాంబరం, బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నారాయణస్వామిని గెలిపిద్దాం: ఎంపీపీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: డిప్యూటీ సీఎం నారాయణస్వామిని మరో సారి జీడీ నెల్లూరు ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఎంపీపీ లతబాలాజి అన్నారు. శనివారం కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం నుంచి కృష్ణాపురం క్రాస్ రోడ్డు వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. నారాయణస్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని మండల కన్వీనర్ శేఖర్ రాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయవర్మ, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దేవికి, లోకనాథ్‌రెడ్డి, ధనశేఖర్ వర్మ, గుజరాతి, లోకనాథనాయుడు, సుందర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీలో ఎంపీపీ

నారాయణస్వామి ద్రోహి: థామస్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: దళితులు పేరు చెప్పుకుని పదవుల్లో కూర్చొని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆ దళితులకే ద్రోహం చేశారని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ థామస్ ధ్వజమెత్తారు. 'మన ఇంటికి మన డాక్టర్ థామస్' కార్యక్రమం ద్వారా శనివారం మండలంలోని వెజ్జులపల్లె పంచాయతీలో పర్యటించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి మా ఎస్సీలు, మా బీసీలని చెప్పుకోవడం గానీ ఆ కులాల వారికి ఒరగబెట్టింది ఏం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమనాయుడు, స్వామిదాస్, దేవసుందరం, జ్యోతిరెడ్డి, నాగిరెడ్డి, దయారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి పర్యటనలో థామస్

ప్రతిభకు ఇన్స్పైర్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలానికి చెందిన పదవ తరగతి విద్యార్థి గాయత్రి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు వెదురుకుప్పం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు వివరాలను వెల్లడించారు. గత మూడు రోజులుగా చిత్తూరు పీఈఎస్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ ప్రాజెక్టులో విద్యార్థి గాయత్రి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. కాగా పలువురు గాయత్రిని అభినందించారు.

కార్వేటినగరం: యాదమరి మండలంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ పోటీలలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ హైస్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థి సౌమ్య రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ దిలీప్‌కుమార్, డైరెక్టర్లు ధనంజయరెడ్డి, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్‌ఎం మహేశ్వంరాజు, ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన అభినంద సభలో సౌమ్య ప్రతిభను పలువురు కొనియాడారు.


కార్వేటినగరంలో


బంగారుపాళ్యంలో

చిత్తూరు అర్బన్: జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిషన్ పిఈఎస్ పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 14 నుండి 16వరకు జరిగింది. ఇందులో సుమారు నాలుగు వందల ఇరవై ఎగ్జిబిట్స్ పాల్గొనగా అందులో జెడ్పీ ఉన్నత పాఠశాల కాణిపాకం నుండి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిషన్కు హర్షవర్ధన్ 9వ తరగతి గైడ్ టీచర్ సురేంద్రబాబులు ఎన్నికై నందుకు హెచ్‌ఎం చంద్రశేఖర్‌నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసించారు.

బంగారుపాళ్యం: సైన్స్ ఇన్స్పైర్ మాలక్ సైన్స్‌లో జరిగిన ప్రయోగాల్లో బంగారుపాళ్యం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి తాహిర్ బాషాకు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థి సహకరించిన ఉపాధ్యాయులు కుమార్‌ను హెచ్‌ఎం రాజేంద్ర అభినందించారు.

స్విమ్స్‌లో సంక్లిష్ట ఆపరేషన్లు విజయవంతం

- డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి. కుమార్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: స్విమ్స్ హాస్పిటల్‌లో ఇటీవల కాలంలో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి.కుమార్ తెలిపారు. స్థానిక డైరెక్టర్ ఛాంబర్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సచిన్ కుమార్ ద్వివేది (21) వేదిక్ యూనివర్శిటిలో ఎంఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 6న వేదిక్ యూనివర్శిటీలో అతనికి యాక్సిడెంట్ జరిగింది. అదేరోజు స్విమ్స్ హాస్పిటల్ అత్యవసర విభాగం చేర్పించారని తెలిపారు. తరువాత సిటీ స్కాన్ చేయడం వల్ల -ఫ్రంటల్ బోన్ నుదిటి వెనుకల పుర్రె గట్టిగా దెబ్బ తినడం వల్ల మెదడులోకి ఎముక బాగా చొచ్చుకపోయింది. బుగ్గ (దవడ) వెనుకాల వుండే ఎముకలు కూడా విరిగాయి. దీనిని గమనించిన న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ విభాగాల వైద్యులు అతనికి సకాలంలో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.

స్విమ్స్‌లో ఇలాంటి సంక్లిష్టమైన అపరేషన్లు చేయడం అభినందనీయమని, విజయవంతమైన ఆపరేషన్‌ను నిర్వహించిన న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆనస్థీషియా విభాగాల వైద్యబృందానికి అభినందనలు తెలియజేశారు. న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రమేష్ చంద్రా మాట్లాడుతూ మెదడు లోపలకు వెళ్లిన ఎముక ముఖ్యమైన నరాలను ఒత్తడం వలన రక్తస్రావం బాగా ఎక్కువ జరిగే అవకాశం వుందన్నారు. రెండు వేర్వేరు ఆపరేషన్లు చేస్తే రెండుసార్లు మత్తు ఇవ్వాల్సి వస్తుందని, అలా కాకుండా ఒక్కసారి మాత్రమే మత్తు (అనస్థీషియా) ద్వారా న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు 4గంటలు నిర్విరామంగా శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించమన్నారు. క్షతగాత్రుడు సచిన్‌కుమార్ ద్వివేది (21) మాట్లాడుతూ టీటీడీ వారి ప్రాణదానం పథకం ద్వారా తనకు ఆపరేషన్ చేయడం జరిగిందని, ఈసందర్భంగా స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వి.కుమార్‌కి, వైద్యబృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌వి వేదిక్ యూనివర్శిటీ ఉపకులపతి రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ రాధా గోవిందా త్రిపాఠి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, ఎడి పిఆర్ వి.రాజశేఖర్ ఎంఎస్.డబ్ల్యూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి ఆంధ్రరాష్ట్ర సమితి బస్సు యాత్ర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రను నిర్వహిస్తున్నామని సమితి వ్యవస్థాపకులు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం సాయంత్రం బస్సు యాత్ర తిరుపతి చేరుకుంది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు కోటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 9 అంశా లతో కూడిన పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం బస్సు యాత్ర చిత్తూరు జిల్లాకు బయలుదేరింది. యాత్రకు ఆంధ్రరాష్ట్ర సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మండల తహశీల్దారు కార్యాలయ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరుతూ మండల తహశీల్దారు కార్యాలయం వద్ద టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శనివారం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పలు ఉద్యోగాలకు మన రాష్ట్రానికి చెందిన అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని చాలా రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయలేదని తమ దృష్టికి వచ్చిందని ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఇంటి వద్దకే తీసుకువెళ్లి అందిస్తామని వైసిపి ప్రభుత్వం చెబుతున్న మాటలన్నీ అసత్యాలే అన్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరారు.

విద్యతోనే విజ్ఞానం

ప్రజాశక్తి-తొట్టంబేడు: బాల్య దశలో నేర్చుకునే విద్యతోనే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని దిగువ సాంబయ్య పాళెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి అన్నారు. మూడవ శనివారం ఉపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన 'నో బ్యాగ్ డే'ను పురస్కరించుకుని విద్యార్థులు వివిధ రకాల సృజనాత్మక కృత్యాలు నిర్వహించారు. అట్ట ముక్కలతో ఇళ్లు, రాకెట్, గడియారం తయారు చేశారు. చిత్రలేఖనం వేశారు. ఆట పాటలు, పద్యాలు, అభినయ గేయాలతో అలరించారు.

బాయ్స్ హాస్టల్‌లో పోలీసుల తనిఖీలు

మత్తు పదార్థాలతో పాటు నిరోద్ ప్యాకెట్లు లభ్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల వైద్యవిద్యార్థులు ఉండే హాస్టల్లో శనివారం వెస్ట్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనీఖీల్లో ఒళ్ళు మత్తు పదార్థాలు, కండోమ్ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. రెండు రోజుల క్రితం శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల బాయ్స్ హాస్టల్లో ర్యాగింగ్ పేరుతో విద్యార్థుల మధ్య చిన్నపాటి గొడవ చోటుచేసుకుంది. ఓ యువతి విషయంలో విద్యార్థులు మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు పోలీసులు సమాచారం అందింది. గతంలోనే ఇలాగే విద్యార్థులు మొత్తం గొడవలు చోటు చేసుకోవడంతో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. మెడికల్ కళాశాల అధికారులు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన విద్యార్థులు తీరు మారలేదు. తాజా ఘటనతో అప్రమత్తమైన ఆసుపత్రి అధికారులు వెస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదులకు చేరుకున్న పోలీసులు హాస్టల్లో తనిఖీలు చేయగా, మత్తు పదార్థాలు, నిరోద్ ప్యాకెట్లు లభ్యమవడం గమనార్హం. ఆస్పత్రి అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిర్వహిస్తున్నారు.

81 సర్వే నెంబరు భూమిని దళితులకు పంచాలి: సిపిఎం

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కుక్కంబకం రెవెన్యూలోని 81 సర్వే నంబరులోని భూమిని కుంభాకం గ్రామానికి చెందిన దళితులకు పంచాలని శనివారం ఉదయం సిపిఎం నాయకులు రమణయ్య ఆధ్వర్యంలో డిటి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కంబాకంలో 1995లో పేదలైన దళితులకు ఇచ్చిన సర్వే నంబరు 31 నుండి 52 మందికి ఒక్కొక్కరికి ఒకటిన్నర ఎకరా చొప్పున గతంలో పంపిణీ చేశారన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన ఆ భూమిని కుక్కంబాకం వీఆర్వో తేజ రెడ్డి దళితుల భూములను అగ్రకులాలకు చెందిన వారికి పట్టాలు పాసుబుక్కులుగా మార్చారని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. 'తేజ రెడ్డి డౌన్ డౌన్.. వీఆర్వో డౌన్ డౌన్..' అంటూ నినాదాలు చేస్తూ డిటికి వినతి పత్రం అందించారు. వెంటనే రెవెన్యూ అధికారులు తేజ రెడ్డిపై విచారణ జరిపి కుక్కంబాకం గ్రామానికి చెందిన దళితులకు ఆ భూమిని ఇప్పించేలా చూడాలని లేదంటే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమ గోడును కలెక్టర్‌కి విన్నవించుకుంటామని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రమణయ్య, కుక్కంబాకం గ్రామ దళితులు పాల్గొన్నారు.

బస్సులు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

- రాత్రి 6 గంటల వరకు విద్యార్థుల నిరీక్షణ-

ఆందోళనలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి -బాలాయపల్లి : నాల్గు గంటలకు వచ్చే బస్సు రాక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు వెంకటగిరి ఆర్టీసీ డిపో నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు సకాలంలో రాక పోవడంతో విద్యార్థులు ఇళ్లకు ఏడు గంటలకు చేరుకోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. సాయంత్రం 4.45 గంటలకు పాఠశాల వదిలినప్పటి నుంచి రాత్రి ఆరు గంటల వరకు బస్సు కోసం ఎదురు చూశారు.

జనసేనను ఆదరించండి

-వినుత కోటా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేనని ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పటణంలోని బహదూర్ పేటలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. వినుత ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టీడీపీ-జనసేన మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం జనసేనకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నక్కా ప్రసాద్, పట్టణ ఇన్‌ఛార్జి తోట గణేష్, అఖిల్ సాయి, సుబ్బు, మునీంద్ర , ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, ప్రధాన కార్యదర్శులు పేట చిరంజీవి, కావలి శివకుమార్ , కవిత, లక్ష్మి, రాజ్యలక్ష్మి, దండి రాఘవయ్య, పేట చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు పసుపులేని భక్తురాలు ధనలక్ష్మి శనివారం రూ.30వేలు విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలిపి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, వేలూరు రమేష్, బాలా గౌడ్ పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం: వైసిపి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం నిర్వహించనున్న సిద్ధం సభకు సత్యవేడు నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్, బుచ్చినాయుడు కండ్రిగ మండల ఎన్నికల సమన్వయకర్త వేలూరు రాకేష్ ఆధ్వర్యంలో శనివారం మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వేలూరు రాకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవలసిన అవసరం వుందన్నారు. సిద్ధం భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హరినాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి అజయ్ కుమార్ రెడ్డి గురవయ్య గురునాథం, సాయి నాయుడు, జయచంద్ర నాయుడు, కొండగిరి, బాబు రెడ్డి , ఇమామ్, బాష పాల్గొన్నారు.

మూట్ కోర్టు అంశంపై వర్క్ షాప్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగంలో శనివారం మూట్ కోర్టుపై వర్క్ షాప్ న్యాయశాఖ విభాగాధిపతి డాక్టరు మాధురీ పరదేశి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నిర్వహించడానికి తమిళనాడు నుండి కె విఘ్నేష్, అతని బృందం వచ్చింది. కె విఘ్నేష్ మద్రాస్ హైకోర్టులో అడ్వకేట్, లీగల్ వూల్ఫ్ అసోసియేట్స్ అడ్వకేట్ వ్యవస్థాపకులు, ఈ వర్క్ షాపులో భాగంగా న్యాయ విద్యార్థి దశలో మూట్ కోర్ట్స్ ప్రాముఖ్యత, వాటి వల్ల వచ్చే అనుభవం, మూట్ కోర్టు మెమోరియల్ ఏవిధంగా డ్రాఫ్ట్ చేయాలి, ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి, ఎలా కేస్ గెలిచే విధంగా ఎలాంటి టిప్స్ పాటించాలో వివరించారు. ఈ వర్క్ షాపులో విద్యార్థినులు పాల్గొని అనేక ఆచరణాత్మక విషయాలను మూట్ కోర్టుపై నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టరు సీతా కుమారి, డాక్టరు సునీతా కాణిపాకం, డాక్టరు ఇందిరా ప్రియదర్శిని, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీ బృందం ప్రజావేదిక

- 2.64 లక్షల రూపాయల రికవరీ

- ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్‌లపై చర్య

ప్రజాశక్తి - తడ: మండలంలో యన్ఆర్ఈజీయస్ ద్వారా జరిగిన పనులకు సంబంధించిన సామాజిక తనిఖీల బృందం బహిరంగ ప్రజావేదిక ను స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ అధ్యక్షతన 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.4.44 కోట్ల నిధులతో చేపట్టిన 668 పనులతో పాటు 2023-24 ఆర్థిక సంవత్సరంలో 0.25 కోట్ల నిధుల తో చేసిన 19 పనులకు సంబంధించి తనిఖీల బృందం 18 పంచాయతీల్లో తనిఖీలు నిర్వహించిన అందించిన నివేదిక మేరకు బహిరంగ విచారణ చేపట్టారు.సామాజిక తనిఖీల బృందం తమ విచారణలో గుర్తించిన అంశాల వారీగా డిసైడింగ్ అధికారి 1.097 లక్షల రూపాయల రికవరీకి ఆదేశించారు. ఉపాధి హామీ సిబ్బంది రికార్డులు సరిగా నిర్వహించిన కారణంగా 1.645 లక్షల రూపాయలు పెనాల్టీ విధించారు. మాంబట్టు, కోండూరు, రామాపురం ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్య లక్ష్మి, ఏ పీడి రవి కుమార్ నాయుడు, యస్ ఆర్ పి తిరుమలేష్, యంపీపి రఘురెడ్డి ,యం పి డీ ఓ అశోక్ బాబు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో డేటా సైన్స్‌పై వర్క్ షాప్

ప్రజాశక్తి - క్యాంపస్ : స్టాటిస్టిక్స్ విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్, స్టాటిస్టిక్స్ పూర్వ విద్యార్థులు కలిసి 17-20 లలో "డేటా సైన్స్‌లో స్టోకాస్టిక్ మోడల్స్ " అనే అంశంపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 18 -19, 2024 న "గణాంకాలు, డేటా సైన్స్‌లో ఇటీవలి పురోగతి"పై జాతీయ సమావేశం కూడా నిర్వహించబోతున్నారు. ఇంటర్నేషనల్ వర్క్‌షాప్ పరిధిని హైలైట్ చేస్తూ డాక్టర్ శివ పార్వతి, హెడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వాగత ప్రసంగం చేశారు. ఐఎస్పిఎస్ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ పి రాజశేఖర రెడ్డి డేటా సైన్స్ సెంటర్, దాని కార్యకలాపాల ఆవశ్యకతను తెలిపారు. డేటా సైన్స్ సెంటర్ అనేక వర్ధమాన సాంఖ్య విద్యార్థులకు నాలెడ్జ్ హబ్‌గా ఉంటుందని, అనువర్తిత పరిశోధకులకు కన్సల్టెన్సీ సెంటర్‌గా పనిచేస్తుందని కూడా ఆయన తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొ.ఎన్.రజని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, ఫైనాన్స్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, ఎపిడెమియాలజీ, మరెన్నో రంగాలలోని వివిధ అప్లికేషన్‌లను ఉద్దేశించి డేటా సైన్స్‌లో స్టోకాస్టిక్ మోడల్స్ కీలక పాత్రను నొక్కిచెప్పారు. తిరుపతిలోని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాణ మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్‌లో ఎదురయ్యే సవాళ్లతో కూడిన సమస్యలను పరిష్కరించగల, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో తమ నైపుణ్యాన్ని విస్తరించగల సుశిక్షితులైన సాంఖ్య నిపుణుల బృందం ఆవశ్యకతను నొక్కి చెప్పారు. అతను స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ మధ్య ఇంటర్‌ఫేస్‌ను కూడా స్పష్టంగా వివరించారు. ఐఎస్పిఎస్ ప్రఖ్యాత సాంఖ్య నిపుణులు ప్రొఫెసర్ జె.సేతురామన్, ఫ్లోరిడా, సిఆర్. రావు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించింది. ఆచార్య బాలకృష్ణ, తిరుపతి ఫెలో ఆఫ్ ఐఎస్పిఎస్, ఆచార్య టివి రామనాథన్, పూణే విశ్వవిద్యాలయం విశిష్ట స్టాటిస్టిక్ అవార్డులతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముక్కంటి బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారిగా భ్రమరాంబ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వచ్చే నెల 3 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు భ్రమరాంబను ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ మేరకు దేవదాయశాఖ కమిషనరు సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భ్రమరాంబ ప్రస్తుతం దేవదాయశాఖ ప్రధాన కార్యాలయంలో సంయుక్త కమిషనరుగా విధులు నిర్వర్తిస్తున్నారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించిన అనుభవం భ్రమరాంబకు ఉంది. ఈ నేపథ్యంలోనే ఆమెను బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారిగా నియమించారు. ఆమె నేతృత్వంలో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయవచ్చని ఆలయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

బ్రహ్మోత్సవ ఏర్పాట్లు వేగవంతం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వేగవంతం చేయాలని ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ మేరకు ఆయన శనివారం ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల పనులు పరిశీలించారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈఈ నూకరత్నం, ఏఈవో ధనపాల్ ఉన్నారు.

కలెక్టరును కలిసిన పిసి రాయల్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఛైర్మన్, గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్ పి సి రాయల్ తిరుపతి కలెక్టర్ లక్ష్మీశను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీశను కలెక్టరేట్లో కలిసిన పిసి రాయల్ వారికి పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. వివిధ కేంద్ర, రాష్ట్ర సంప్రదింపుల కమిటీల అధ్యక్షులు, సభ్యులుగా ఉన్న పిసి రాయల్ తన కార్యకలాపాల గురించి కలెక్టరు వివరించారు. జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు.

వైసీపీ నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పలువురు వైసీపీ నాయకులు నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో శనివారం టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్, బిజీ ధనపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఏ ఆనంద్, టిడిపి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

'సిద్ధం' సభను జయప్రదం చేయండి: వైసిపి

ప్రజాశక్తి- కెవిబిపురం: సిద్ధం సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య వైసిపి నాయకులను కోరారు. కేవిబి పురం మండలంలోని వైసిపి కార్యాలయంలో వైసిపి కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు వేదిక గా జరగనున్న 'సిద్ధం' భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ముని లక్ష్మి, నందకుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాము , వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-క్యాంపస్: వివిధ రంగాలలోని పరిశోధనల విశ్లేషణలో సాంఖ్యక శాస్త్రం పాత్ర కీలకం అని ఇటలీ విశ్వవిద్యాలయం, సాంఖ్యక శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య మైఖెల్ గాలో పేర్కొన్నారు. ఎస్వీయూ స్టాటిస్టిక్స్ విభాగంలో "మోడ్రన్ స్టాటిస్టిక్స్ ఫర్ రీసెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ డేటా సైన్స్ టెక్నిక్స్' అనే అంశంపై రెండురోజుల అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది.

డిప్యూటీ ఈవోగా ఏకాంబరం

వెంకటసుబ్బయ్య బదిలీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో డిప్యూటీ ఈవోగా ఏకాంబరంను నియమించారు. ఈయన గతంలో బోయకొండ గంగమ్మ ఆలయ ఈవోగానూ, చిత్తూరు అసిస్టెంటు కమిషనరుగా విధులు నిర్వర్తించేవారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో డిప్యూటీ ఈవోగా పని చేస్తున్న వెంకటసుబ్బయ్యను నెల్లూరులోని రాజరాజేశ్వరి ఆలయ ఈవోగా బదిలీ చేశారు.

చట్టాలపై అవగాహన ఉండాలి: జడ్జి

ప్రజాశక్తి -వెంకటగిరి: వెంకటగిరి బంగారుపేట ఒకటవ వార్డు సచివాలయంలో వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ ఓ అనూష, జడ్జి వెంకటగిరి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేజే ప్రకృతి కుమార్ విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ లీగల్ లిటరసీ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. కేజే ప్రకృతి కుమార్ మాట్లాడుతూ మహిళా వేధింపుల కేసులలో బాధితురాలు పేరు, వివరణలు బాధితురాలి కుటుంబ సభ్యుల పేర్లు ఎవరైనా రాత పూర్వకంగా వీడియో విజువల్స్, న్యూస్ ఛానెల్స్ ద్వారా గాని బయటకు తెలియపరిస్తే అలాంటి వ్యక్తిపై కేసునమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టాల పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి ఓ అనూష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి న్యాయవాదులు పెట్లూరు రాంప్రసాద్, దుగ్గి రాజారావు, పోలీసుశాఖ అధికా రులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ట్రాక్టర్, కారు ఢీ

- ప్రమాదంలో తునాతునకలైన ట్రాక్టర్
- డ్రైవర్లకు గాయాలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కారు, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ట్రాక్టర్ తునాతునకలై ఇద్దరు డ్రైవర్లు గాయాలపాలైన సంఘటన శనివారం మండలంలోని పలమనేరు-కుప్పం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పలమనేరు-కుప్పం జాతీయ రహదారిలోని కస్తూర్బా పాఠశాల కమ్మనపల్లి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. జల్లిపేటకు చెందిన శివాజీ(43) పల మనేరు నుండి ట్రాక్టర్‌లో బైరెడ్డిపల్లికి వస్తున్నారు. అదే విధంగా పలమనేరు నుంచి వీకోటకు కారులో వెళుతున్న గోపి(35) ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. దీంతో ట్రాక్టర్ రెండు భాగాలుగా తునాతునకలైంది. కారు రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లింది. ఘటనలో కారు, ట్రాక్టర్ డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘట నా స్థలం నుంచి ఇరువుని 108లో ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చిన్నస్వామి తెలిపారు.


తునాతునకలైన ట్రాక్టర్

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అక్రమంగా కర్నాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని రూ.2లక్షల విలువైన స్టాకు స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు టూ టౌన్ సీఐ ఉసలయ్య తెలిపారు. శనివారం ఆయన వివరాలను వెల్లడించారు. ముందస్తుగా రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. చిత్తూరు టౌన్‌లోని తేనేబండ, రాజీవ్ నగర్ కాలనీ సమీపంలోని నీవా నది పక్కన నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద రాజా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి రూ.2.20లక్షలు విలువైన కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కర్నాటక నుంచి మద్యం తీసుకొచ్చి అధిక ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బైరెడ్డిపల్లి: అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మోహన్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు.. చెన్నై-బెంగళూరు హైవేలో బైక్‌పై కర్నాటక మద్యం తరలిస్తున్న ప్రభును అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అతని వద్ద నుంచి 144టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.